మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 22 సెప్టెంబరు 2024 పేజీలు 8


# ఎవరు ఆ అధికారి..?




- ఆయన బంధువుల రైస్ మిల్లులో ఏం జరిగింది..!
- వనపర్తి సివిల్ సప్లై శాఖలో ఆయనకు సహకరిస్తున్నది ఎవరు?
- జిల్లాలో అన్ని రైస్ మిల్లులపై ఆర్ఆర్ యాక్ట్ ప్రయోగించి మాజీ అధికారి బంధువుల రైస్ మిల్లు పై ఎందుకు ఆర్ ఆర్ యాక్టును ఉపయోగించడం లేదు..
- ఎంత మొత్తంలో అక్రమాలు జరిగాయో వెంటనే పూర్తి నివేదికను సమర్పించండి
- రాష్ట్ర సివిల్ సప్లై శాఖ కమిషనర్ చౌహాన్ !
- శుక్రవారం రాత్రి విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ ఓఎస్డి ఆధ్వర్యంలో మాజీ అధికారి బంధువుల రైస్ మిల్లులో తనిఖీలు
- రూ: 33. 83 కోట్ల వరి ధాన్యం పక్కదారి పట్టినట్లు తేల్చిన టాస్క్ ఫోర్స్ అధికారులు
- వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ప్రకటించిన అధికారులు


సూర్య
మాజీ జిల్లా అధికారి లీలలు..?

సూర్య ఎఫెక్ట్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలో గతంలో పనిచేసిన ఓ ఉన్నత అధికారి తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని తన బంధువుల పేరుతో ఒక రైస్ మిల్లును ఏర్పాటు చేసి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యాన్ని అక్రమ మార్గంలో బయటి రాష్ట్రాలకు విక్రయించి కోట్ల రూపాయలు వెనకేశాడు.. సంబంధిత రైస్ మిల్లులో జరిగిన అవకతవకలపై ఈనెల 15వ తేదీన సూర్య దినపత్రికలో "వనపర్తి జిల్లా సివిల్ సప్లై శాఖలో మాజీ అధికారి లీలలు"అనే శీర్షికన వార్త ప్రచురితం కావడంతో అందుకు స్పందించిన సివిల్ సప్లై శాఖ తెలంగాణ రాష్ట్ర కమిషనర్ చౌహాన్.. వనపర్తి జిల్లాలో ఎవరు ఆ మాజీ అధికారి..? ఆయన బంధువులకు సంబంధించిన రైస్ మిల్లులో ఏలాంటి అవకతవకలు జరిగాయి..? ఎంత వరి ధాన్యం కేటాయించారు..? క్షేత్రస్థాయిలో వరి ధాన్యం ఉందా లేదా..? వెంటనే విచారణ చేసి నివేదిక తనకి ఇవ్వాలని విజిలెన్స్ అండ్ టాస్ఫోర్స్ అధికారులను ఆదేశించడంతో సివిల్ సప్లై విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్ ఓఎస్డి ద్రోణాచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు మాజీ అధికారి బంధువుల రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించారు .ఈ తనిఖీల్లో దాదాపు రూ 33. 83 కోట్ల విలువచేసే వరి ధాన్యం పక్కదారి పట్టించినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు వెంటనే సంబంధిత రైస్ మిల్లు యజమానిపై కేసు నమోదు చేయాలని సివిల్ సప్లై అధికారులు పోలీసులను కోరినట్లు తెలిసింది.. వనపర్తి జిల్లాలో ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం గడువులోగా ఇవ్వని రైస్ మిల్లులపై ఆర్ఆర్ యాక్టును ఉపయోగించారు.. కానీ మాజీ అధికారి మిగతా 2లో





## ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ

# లక్ష్యాన్ని పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయిల్ ఫామ్ సాగు పై ఉద్యానవాన, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో 10,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి నిర్ణయించగా, ప్రస్తుతం 6,500 ఎకరాలలో సాగు చేయుటకు గుర్తించడం జరిగిందని, మరో 4,000 ఎకరాలలో సాగు చేసేందుకు ఆ రైతులను ప్రోత్సహించాలని, తద్వారా గద్వాల జిల్లాలో ఆయిల్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. దీని ద్వారా స్థానిక రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయని, ఆయిల్ పామ్ సాగుకు రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించి, తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని అన్నారు. పంట సాగు ప్రక్రియ, సబ్సిడీలతో సహా అన్ని వివరాలను రైతులకు వివరించాలని అధికారులకు ఆదేశించారు. ఆయిల్ ఫామ్ సాగు ప్రారంభ దశలో ఉన్నప్పుడు అంతర పంటల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చని, రైతులు ఇతర పంటలను కూడా సాగు చేయవచ్చని, ఈ విషయంపై మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ కూడా భాగస్వామిగా పనిచేసి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని సూచించారు. అయిల్ పామ్ సాగులో ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ఏడాదికి రూ. 2,100/- (మొత్తం రూ. 8,400/-) పంట యాజమాన్యానికి మరియు అంతర పంటల కోసం, అలాగే రూ. 11,001/- మొక్కల కొనుగోలుకు మరియు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన రైతులకు రూ. 41,325/- అందిస్తోందాని అన్నారు. డ్రిప్ పరికరాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% రాయితీ, బి.సి. వెనుకబడిన తరగతులకు 90% రాయితీ, ఓ.సి. రైతులకు 80% రాయితీ అందించబడుతుందాని మరియు ఎస్సీ, ఎస్టీ రైతులు 10% వాటా, బి.సి. రైతులు 10%,ఓ.సి. రైతులు 20% వాటా చెల్లించి, 12% %+.నా.ు%. కూడా చెల్లించాల్సి ఉంటుందాని తెలిపారు, తద్వారా తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. పంట సాగులో అన్ని విధాలుగా రైతులకు సహకారం అందించాలని ఈ ప్రణాళికకు సంబంధించి వారానికి ఒకసారి నివేదిక ఇవ్వాలని, రైతులకు నిరంతర ఆదాయ వనరులు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, ఎల్.డి.యం అయ్యప్ప రెడ్డి, ఉద్యానవాన, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మండల స్థాయి అధికారులు, టి.ఎస్ ఆయిల్ ఫెడ్ అధికారులు, ఎ.పీ.ఓలు, పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేరుస్తాం

### - ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేరుస్తాం దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు..దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సబ్సిడీ సిలిండర్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను.అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును,రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నామని,దానిలో భాగంగానే దేవరకద్ర పట్టణం,బల్సు పల్లి,చౌదర్పల్లి,గొప్లపూర్, మినిగోనిపల్లి గ్రామానికి చెందిన మహిళలకు సబ్సిడీ సిలిండర్ల ధ్రువపత్రాలు ఈరోజు అందించడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల మేర అప్పుచేసిందని,ఆ అప్పు యొక్క వడ్డీ కట్టడానికే నెలకు 5000 కోట్లు ఖర్చు అవుతుందని, అయినా కూడాఇచ్చిన హామీలను ఇప్పటికే ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మా ప్రభుత్వం వెంటే ప్రజలందరూ ఉంటే ప్రజల కొరకు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామనిఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, లక్ష్మీ కాంత్ రెడ్డి, ఆది హనుమంత్ రెడ్డి, రాంపండు, నర్వ శ్రీనివాసరెడ్డి, షేక్ ఫరూక్ అలీ, కొండ శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి , గౌని రాము, బీరన్న, భరత్, అర్జున్ చారి, రామాంజనే యులు, చంద్రమౌళి, జి ఎస్ నరసింహ, వెంకటేష్, గోపాల్, మరియు మండల తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవో సీత్యానాయక్, ఏపిఎం రాజు, ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : డీఈవో గోవిందరాజులు



**చారకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏజేన్సీ వారికి డీఈవో గోవిందరాజులు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను డీఈవో గోవిందరాజులు సందర్శించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల అమలు తీరుపై ఆరా తీశారు. ఉన్నతి కార్యక్రమం పనితీరు, పారిమేటివ్ పరీక్షల నిర్వహణ, 10వ తరగతి ప్రత్యేక తరగతులపై జీహెచ్ఎం భగవాన్రెడ్డిని అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు నూటికి నూరుశాతం ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శంకరానాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరు ఆ అధికారి..?

(మొదటిపేజీ తరువాయి)

బంధువుల రైస్ మిల్లు జోలికి ఎందుకు వెళ్లలేదని ఇందులో ఎవరు ఒత్తిడి మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారులు ఆ రైస్ మిల్లు జోలికి వెళ్లలేదని కమిషనర్ చౌహాన్ అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది.. ఇది ఇలా ఉంటే వనపర్తి జిల్లాలో మాజీ అధికారి జిల్లా లో పనిచేసిన సమయంలో అన్నీ తానై ఉండి వెనక నుండి మాజీ అధికారి తో రైస్ మిల్లును ఏర్పాటు చేయించి.. రైస్ మిల్లులో ఎలాంటి అక్రమాలకు పాల్పడవచ్చు..! అనే ప్రణాళికను రచించిన వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఒక రైస్ మిల్లర్ ప్రస్తుతం ఆయన తప్పించుకొని తిరుగుతున్నడంతో మాజీ అధికారి కుటుంబ సభ్యులు అతనిపై శాపనార్థాలు పెడుతున్నారు. తన పబ్బం గడుపుకునేందుకు తమకేమీ తెలువని దందాలో కి తమను లాగేడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ బంధువైన అధికారి ఇక్కడి నుండి బదిలీ అయిన వెంటనే తమను పట్టించుకోవడంలేదని ఆయన బంధువులు సాటి మిల్లర్లతో వాపోతున్నట్లు తెలుస్తుంది..

## ముస్లిం సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - రాష్ట్ర కాంగ్రెస్ కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్



**అమరచింత, మేజర్ న్యూస్:** ముస్లిం మైనార్టీల సంక్షేమంకై ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కాంగ్రెస్ కల్లుగీత విభాగం డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ పేర్కొన్నారు. శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అమరచింత పట్టణం లోని జామియా మసీదులో జరిగిన సమావేశం లో నాగరాజు గౌడ్ కు ముస్లింలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ముస్లింల ప్రార్థన స్థలాలు, దర్గాలు, పీర్ల మసీదుల అభివృద్ధి కోసం అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ముస్లిం మైనార్టీల సంక్షేమంపై అభివృద్ధి పనులను చేయుటకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రణాళికను రూపొందించారని ముస్లింలకు ఆయన తెలిపారు. అమరచింత పట్టణంలోని అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షిం చేందుకు కృషి జరుగుచున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు అయుబ్ ఖాన్, అల్తాఫ్ మౌలానా, ఫరీద్, ఖాజా హుస్సేన్, ముర్సాద్ మై నద్దిన్, కాశీం, తౌఫిక్, అక్బర్, పాషా, అశ్వక్, సర్దార్, నబి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్‌లో ఐజా విద్యార్థుల ప్రతిభ



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో శనివారం 68,వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి ఖో ఖో టోర్నమెంట్ కం సెలక్షన్ ఎర్రవల్లి సరస్వతి స్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించరు అండర్ 17 అండర్ 14 బాయ్స్ విభాగాలలో ఐజ క్రీడాకారులు మొదటి బహుమతులను కైవాసం చేసుకున్నారు ఈ విద్యార్థులకు మొదటి బహుమతి రావడంతో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తపరిచారు కార్యక్రమంలో ఐజ మండల కన్వీనర్ బషీర్ పీడీ సతీష్ పీడీ జగదీష్ పీడీ ధర్మ తేజ పీడీ రాఘవేంద్ర పి ఈటీ సుబ్బన్న,పిఈటీ సూర్య,పిఈటీ నాగరాజు పి ఈటీ నరహరి పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ప్రభుత్వ హైస్కూల్లో దొంగతనం

### - కంప్యూటర్ ను దోచుకెళ్లిన దుండగులు



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూర్ జాతర మైదానం జిల్లా పరిషత్ హై స్కూల్ లో దొంగలు పడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి దుండగులు హై స్కూల్ లోని ఇంగ్లీష్ కంప్యూటర్ గది తాళం పగలగొట్టి గదిలోని సుమారు 20వేల రూపాయల విలువైన కంప్యూటర్ సిపియును దోచుకెళ్లారు. అలాగే ఇంగ్లీష్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్ ను ధ్వంసం చేశారు. ఈ విషయం శనివారం ఉదయం గుర్తించిన ఉపాధ్యాయులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆత్మకూరు ఎస్సై నరేందర్ తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత బూట్లు అందించిన దుష్యంత్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులం దరికీ ఉచితంగా బూట్ల పంపిణీలో భాగంగా శనివారం మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి,కొల్లూరు ఉన్నత ప్రాథమిక పాఠశా లలల్లో, రంగంభాయి తండాప్రాథమిక పాఠశాలలో, కేశవరావుపల్లి ప్రాథమి క పాఠశాలలో విద్యార్థులకు ఉచిత షూ అందించి కారుకొండ పాఠశాల నూతన గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు నియోజకవ ర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని విద్యార్థులు ఉపాధ్యా యులు అందించే విద్యను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ,టెన్త్ క్లాస్ విద్యార్థులకు గతంలో కూడా ఆల్ ఇన్ వన్ బుక్స్ ఇచ్చామని టెన్త్ క్లాస్ విద్యార్థులు ప్రథమ శ్రేణిలో అందరు పాసై మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మన నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య, కొల్లూరు ఖాజామైనుద్దీన్, కారుకొండ భూపాల్ రెడ్డి,వాసు యాదవ్ తులసి రామ్ నాయక్, జహీర్, గురుకుంట రాజశేఖర్,దేపల్లె వెంకటేష్ గౌడ్, కొల్లూరు రామకృష్ణ కేశవరావుపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి దాడిలో చనిపోయిన ఆవులకు బాధిత రైతులకు చెక్కుల పంపిణీ



**పదర, మేజర్ న్యూస్:** పదర మండల పరిధిలోని ఇప్పలపల్లి, బక్క లింగయ్య పల్లి, గ్రామాలకు చెందిన రాతలావత్ హనుమ, వాద్య రవి, లాలు లకు సంబంధించిన పశువులను పెద్ద పులి దాడి చేసి చంపగా, బాధిత రైతులు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవా ప్రభుత్వం ఆర్థిక సాయం మంజూరు చేసిందని మద్దిమడుగు ఫారెస్ట్ రేంజర్ మహేందర్ తెలిపారు, అట్టి ఆర్థిక సహాయాన్ని బాధిత రైతులకు శనివారం నాడు పంపిణీ చేయడం జరిగిందని మహేందర్ తెలిపారు, హనుమకు 10 వేలు, రవికి 10 వేలు, లాలుకు 12 వేలు చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గోపాల్, సెక్షన్ ఆఫీసర్, మల్లేష్ , భగ్న నాయక్, బాధిత రైతులు ఉన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి : జిహెచ్ఎం భగవాన్ రెడ్డి



**చారకొండ, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు తమ బాధ్యతలు గుర్తెరిగి విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని జీహెచ్ ఎం భగవాన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డారు. ఏఏపీసీ చైర్మన్ సత్యమ్మ, ఉపాధ్యాయులు యాదగిరి, కవ లాకర్, అంజయ్య, రాజేందర్రెడ్డి, మల్లిఖార్జున్, జైపాల్, గీత, రామబిక్షమయ్య, రామకృష్ణ బాలోజి, జంగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**చారకొండ. మేజర్ న్యూస్** మండల నూతన తహసీల్దార్గా భాధ్యతలు చేపట్టిన సునితను శనివారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. మండలంలో భూసమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ సునితను కోరారు. తహసీల్దార్ను సన్మానించిన వారిలో సింగిల్ విండో మాజీ చైర్మన్ గజ్జె యాదయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రసిడెంట్ చండీశ్వరౌడ్, సింగిల్ విండో డైరక్టర్ రమేష్ నాయకులు సవారి జంగయ్యగౌడ్, కమలాకర్ రావు, జాన పండు, మల్లేష్ ఉన్నారు.

## తాగునీటి సరఫరాపై కౌన్సిలర్ల ఆగ్రహం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే మంచినీటి సరఫరా సక్రమంగా పంపిణీ జరగడం లేదని పురపాలక కౌన్సిలర్లు సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ వి. మంగమ్మ అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. సభ్యులు పట్టణంలోని పలు వీధులలో మంచినీటి సరఫరా ఎందుకు సక్రమంగా జరపడం లేదని మునిసిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. కమీషనర్ నూరుల్ నజీబ్ స్పందించి సిబ్బందిని పిలిపించి పట్టణంలో మంచినీటి సరఫరాను ప్రజలకు అందించాలని లేనిపక్షంలో సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని 2,6,7 వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణం కు 15 వ ఫైనాన్స్, ఎస్ఎస్సి నిధుల నుంచి రోడ్ల నిర్మాణం చేపట్టుటకు తీర్మానం చేశారు. ఒకటవ వార్డులో లక్ష రూపాయల వ్యయంతో కొత్త బోరును వేయుటకు , పదో వార్డులో 50వేల అంచనా వ్యయంతో మ్యాన్యువల్ నిర్మాణం, ఆరో వార్డులో లక్ష రూపాయల వ్యయంతో కొత్త మోటారు, వాటర్ పంపు హౌస్ దగ్గర 10 హెచ్పి మోటారు ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మి, రాజ్ కుమార్, మాధవి, ఉషారాణి, కో ఆప్షన్ సభ్యులు షాహిన్ రఫీ, మున్సిపల్ మేనేజర్ యూసుఫ్, అకౌంటెంట్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న షిఫ్టింగ్ చార్జెస్ విడుదల హర్షం వ్యక్తం చేసిన ర్యాలంపాడు గ్రామస్తులు

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామం నూతన పునరావాస కేంద్రం అయినా గ్రామస్తులకు గత సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్న సిట్టింగ్ చార్జెస్ నేడు విడుదల అయిన సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో కొందరికి మాత్రమే షిఫ్టింగ్ చార్జెస్ విడుదలయ్యాయి అయితే సంవత్సరం తర్వాత ప్రస్తుత ప్రభుత్వంతో సంబంధిత మంత్రితో అనేక సార్లు చర్చలు జరిపి మిగిలిన అందరికీ షిఫ్టింగ్ చార్జెస్ విడుదల అయ్యే విధంగా స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో నేడు మిగిలిన అందరికీ షిఫ్టింగ్ చార్జెస్ విడుదలైన సందర్భంగా గ్రామస్తుల తరఫున ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి గ్రామస్తులు తరఫున ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో బాలబాలికల హ్యాండ్ బాల్ జిల్లా టీం ఎన్నిక

**నారాయణపేట మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 17 హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రయిల్స్ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు ఎన్నిక ఈ నెల 24న నారాయణపేట జిల్లా కోస్గి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించబడునని నారాయణపేట జిల్లా క్రీడా సమాఖ్య అధ్యక్షులు నర్సిములు ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోటీలో పాల్గొనదల్చిన బాలబాలికలు తమతో పాటు ప్రస్తుత చదువుతున్న బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, ఇంటర్ విద్యార్థులైతే పదవ తరగతి మెమో జిరాక్స్‌ను తమ వెంట తీసుకొని రావాలి ఇంకా ఏమైనా సమాచారం కోసం బాలరాజు పీడీ 9120799991 ను సంప్రదించాలని కోరారు.

## నూతన కార్యవర్గం ఏర్పాటు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** టి.ఎమ్. ఆర్.పి.ఎస్. వ్యవ స్థాపకులు ఇటుక రాజు. ఆధ్వర్యంలో. దేవరకద్ర మాజీ మార్కెట్ చైర్మన్ దోబ్బలి ఆంజనేయులు. వారి ఆధ్వర్యంలో.శనివారం నాడు దేవరకద్ర మండల ఏమ్మ.ఈ.ఎఫ్.ఉద్యోగ సంఘాల అధ్యక్షులుగా గోపి చిన్న నరసింహులు ఆర్టీసీ కండక్టర్. అలాగే టిఎంఆర్పిఎస్. దేవరకద్ర నియోజకవర్గం ఇన్చార్జి జీనురాల నాగరాజు. వరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ సంఘం సభ్యులు. పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై పాడి ఆవు మృతి

**చారకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని జెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దొడ్లపల్లి గ్రామానికి చెందిన రైతు మాధవరెడ్డికి చెందిన పాడి ఆవు తన వ్యవసాయ పొలంలో శనివారం కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గురై అక్కడి అక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి ఆవు విలువ 90 వేలు ఉంటుందని బాధిత రైతు మాధవరెడ్డి తెలిపారు ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.

## మహిళ కార్యదర్శిగా నిర్మల నియామకం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణ సిపిఎం పార్టీ మహిళా కార్యదర్శిగా నిర్మల ఎంపికయ్యారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో పట్టణ సిపిఎం పార్టీ మహిళ కార్యదర్శిగా సిపిఎం పార్టీ సభ్యులు ఎన్నుకున్నారు. నూతనంగ సిపిఎం పార్టీ అచ్చంపేట టౌన్ కార్యదర్శిగా ఎన్నికైన నిర్మల మాట్లాడుతూ పట్టణంలో పార్టీ మహిళా శాఖను అభివృద్ధికి చేయడానికి తన వంతు కషి చేస్తానని, పార్టీ సహకారంతో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## సిర్సనగండ్లలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో



**చారకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భాగంగా శనివారం మండలంలోని సిర్సనగండ్లలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు ఎంపీడీవో ఇసాక్ హుసేన్ తెలిపారు. సిర్సనగండ్ల గ్రామపంచాయతీని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ సందర్శించి పంచాయతీ, అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల, నర్సరీ, వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ పనులు చేపట్టాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. గ్రామపంచాయతీల టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి వాటిని సంరోఇంచాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్రెడ్డి, ఉపాధ్యాయుడు జంగునాయక్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మద్దిమడుగులో ప్రత్యేక పూజలు నిర్వహించిన అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య,



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య నూతనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ఆలయాన్ని దర్శించుకొని మొక్కు తీసుకోవడానికి వచ్చారు, దేవాలయ సిబ్బంది అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్యను శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో శంకర్, శంకర్ గౌడ్ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, ఉన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత : ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి



**వెల్దండ మేజర్ న్యూస్ :** నాటిన ప్రతి మొక్కను రక్షించుకునే విధంగా ఏర్పాటు చేయాలని వెల్దండ మండల పరిషత్ అధికారి సత్యపాల్ రెడ్డి అన్నారు. శనివారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామ పరిధిలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన అవేన్యూ ప్లాంటేషన్ ను ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే దిశగా అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. పెట్టిన మొక్కలపై పర్యవేక్షణ చేస్తూ మొక్కలను బతికించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో ఈశ్వర్ జి, టెక్నికల్ అసిస్టెంట్ లింగం, సత్యనారాయణ తదితరులున్నారు.

# విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

## - ఉపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షులు దెంది రాజారెడ్డి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయుటకు గాను కలెక్టర్లకు విద్యాశాఖ అనుమతినిచ్చిన నేపథ్యంలో అట్టి ఉత్తర్వులను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాగర్ కర్నూలు జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ దెంది రాజా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తుందని, నిర్ణీత సమయంలో నిర్దేశించిన విద్యా ప్రమాణాలను మరియు సామర్థ్యాలను విద్యార్థుల్లోపల కల్పించడం అత్యంత కఠినంగా మారిందని వారు తెలిపారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేదా ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడు మాత్రమే సరియైన విధంగా బోధనాభ్యసన జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం యొక్క ఇలాంటి చర్యల వల్ల ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పని భారం పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఇలాంటి చర్యలు తీవ్ర విఘాతం కలిగిస్తాయని అందుకే వీటిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు గడిచిన 10 సంవత్సరాలలో విద్యా వ్యవస్థ తీవ్రంగా సమస్యలను ఎదుర్కొంటుందని నూతన ప్రభుత్వంలో ఈ సమస్యలకు కొంతైనా ఉపశమనం జరుగుతుందని భావించామని కానీ తిరిగి ఈ సర్దుబాటు వల్ల సమస్య తీవ్ర రూపం దాలుస్తుందని తెలిపారు. జీవో 317 సమస్యలను ఇంకా ఏంతకాలం అపరిష్కృతంగా ఉంచుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు కావలసిన డీఏ, బకాయిలు, మెడికల్ బిల్లులు, పదవి విరమణ చేసిన వారికి సైతం బకాయిపడ్డ డబ్బులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పిఆర్సి నీ త్వరలో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కిషోర బాలికలు,మహిళల్లో రక్తహీనత నివారించాలి : ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి



**లింగాల, మేజర్‌న్యూస్:** కిశోర బాలికలు మహిళల్లో రక్తహీనత నివారించడానికి సమతుల్యమైన పౌష్టికాహారం విధిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి సూచించారు. పోషణ మాసోత్సవం కార్యక్రమం జిలుగుపల్లి తండా అంగన్వాడి కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య వంతులుగా ఎదిగి వృద్ధి చెందడానికి పోషకాలు గల ఆహారం అవసరమని,పోషణ విలువల గురించి చంటి పిల్లల తల్లులు వివరించారు. కౌమర దశలో ఉన్న బాలికల సాధికారత,సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. 11నుంచి18 సంవత్సరాల వయస్సు గల బాలికలు పోషకాహారం, ఆరోగ్య స్థితిగతుల గురించి స్వీయ అభివృద్ధిని మెరుగుపర్చుకో వాలన్నారు. బాలికల విద్యకు చేయూత నిస్తూ యుక్త వయసులో ఉన్న బాలికలకు విద్యా,జీవన నైపుణ్యాల అందించానికి కృషి చేయాలని అన్నారు. బాల్యవివాహాలను నిర్మూలించాలన్నారు. మహిళా శిశు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని వాటి సేవలను సద్వినియోగ పరచుకోవాలని కోరారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్లు వంటి వాటితో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూవర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేమాన్‌లో శనేశ్వర స్వామికి తిల,తైలా అభిషేక పూజలు, పరమశివునికి రుద్రాభిషేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో బాద్రపాదమాసం చవితి శనివారం నాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు,భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైల అభిషేక పూజలు చేశారన్నారు.బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్యఫలితమని అన్నారు.భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు.అనంతరం బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయకమిటీసభ్యులు, వీరశేకర్,ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు, అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిరోధించడం నా సామాజిక భాధ్యత : జీ హెచ్ ఎం. పీ శ్రీనివాసులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలను నిరోధించడం నా సామాజిక భాధ్యత అని తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీ హెచ్ ఎం, పీ శ్రీనివాసులు అన్నారు శనివారము తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జీ హెచ్ ఎం పి శ్రీనివాసులు మాట్లాడుతు ఇందులో భాగంగా కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యం తో కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎం శ్రీనివాసులు ఆధ్వర్యం లో నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర వాసిని,మా కుటుంబంలో గాని, మా గ్రామంలో గాని, మా పట్టణంలో గాని బాల్య వివాహాలను నిరోధించడం, నా సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేస్తాను. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదు. అది చట్ట ప్రకారం నేరం. దీనికి గాను రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్ళి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు. బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటిగురించి తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా "చైల్డ్ లైన్" 1098 కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు కొనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఒ, బిబిఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు జీ అజిత. పద్మా లతా రెడ్డి. శ్రీలత. అశోక్. శ్రీనయ. జయమ్మ. రవీందర్. విజయ భాస్కర్. గోవర్ధన్ రావు. ఆనంద్. లక్ష్మీ. వేదవతి.లక్ష్మీనరసింహ. నర్మద. పి వి సాయి సత్య వాని. సుజాత. పావని.ఆనంద్ కుమార్. తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలి : దయానంద్ ముదిరాజ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులుకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్నీ వసతులు కల్పించాలని దయానంద్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం వనపర్తి ప్రభుత్వ కళాశాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ 600 మంది పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని,కళాశాలలో విద్యార్థులకు తగ్గ అధ్యాపకులు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. విద్యార్థులకు సరి పడ బెంచిలు లేవని త్రాగటానికి మంచి నీరు కూడా లేకపోతే ,అధికారులు నామమాత్రం పర్యవేక్షణ చేయడమేంటని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలో నిరుపేద, బడుగు బలహీన మారు మూల ప్రా%శీ%తాల నుంచి విద్యార్థులు వస్తారని వారికి సరైన వసతులు కల్పించకపోతే చదువుపై దృష్టి ఎలా పెడతారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యత అంటున్నా గ్రౌండ్ లెవెల్ లో ఇలాంటి ప్రాథమిక లేదన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిదులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల సమస్య లపై స్పందించాలని కోరారు.

# జాతీయస్థాయి కరాటే పోటీలో బంగారు పథకం సంపాదించిన విద్యార్థిని



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం పళ్ల ప్రాంతానికి చెందిన విద్యార్థినీ యం, అమూల్య స్థానిక కృష్ణవేణి హై స్కూల్ లో 4వ తరగతి చదువుతునే మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతుంది ఈ నెల 17న జడ్చర్లలో నిర్వహించిన జాతీయ స్థాయి వి.ఐ.పి చాలెంజర్స్ చాంపియన్షిప్ కుంగ్ ఫు కరాటే పోటీలో బంగారు పథకం సాధించినందుకు కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ శాలువాతో సన్మానించి బంగారు పథకంతో పాటు సర్టిఫికెట్ అందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒకరి బాధ్యత : ఎంపీడీవో సాయి ప్రకాష్




**ధన్వాడ మేజర్ న్యూస్ :** స్వాతహి సేవ కార్యక్రమం లో భాగంగా స్వాతత రాన్ కళాశాలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీవో మరియు ఎంపిడిఓ సాయిప్రకాష్,గ్రామ పంచాతి కార్యదర్శి శ్రీనివాస్ చారి ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అజీఎంసీ లక్ష్మణ్ నాయక్ యన్ స్ స్ ప్రోగ్రాము ఆఫీసర్ ఆర్ శివకుమార్ మిగతా అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## ధన్వాడ పెద్ద చెరువులో చేపలు విడుదల చేసిన నీరటి నరసింహనాయుడు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వము సకాలంలో చేపలు విత్తనాలు పంపిణీ చేయకపోవడంతో శనివారం నాడు ధన్వాడ మత్స్య కార్మికులు చేపల పెంపకానికి శ్రీకారం చుట్టారు ధన్వాడ ఎఫ్సిఎస్ అధ్యక్షులు డిఎఫ్సిఎస్ ఉపాధ్యక్షులు నీరటి నరసింహనాయుడు సారథ్యంలో రాజమండ్రి నుండి తెచ్చిన చేప పిల్లలను ధన్వాడ పెద్ద చెరువులో వదిలారు రెండు లక్షల చేప పిల్లలను చెరువులో వదిలేమని వీటిలో ఒక్కొక్కటి 50 వేల చొప్పున బొచ్చే రోహూ గడ్డి చేప రౌటారకం చేపలు ఉన్నాయని అధ్యక్షులు నరసింహనాయుడు తెలిపారు అంతకుముందు ఆయన గంగమ్మ తల్లి పూజలు నిర్వహించారు కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు సంత బాలరాజ్ ముత్యం రాములు, కోయిలకొండ శివ ముత్యం రవి నీరెడ్డి మహేష్ నీరటి దాసు నీరటి దయ్యాల శ్రీనివాసులు ముత్యం సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం



**మరికల్ మేజర్న్యూస్:** మరికల్ మండలంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా బుడ్డగాని తండా, గాజులయ్య తండా గ్రామాలలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు గెలిచేందుకు భారీగా సభ్యత్వ నమోదు చేయించాలని, ప్రతి బూత్ నుంచి అధిక సంఖ్యలో సభ్యత్వం చేయించాలని కోరారు ప్రతి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమనికి మంచి స్పందన వస్తోంది అని దేశని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వన్ని బలపరుస్తూ మేము కూడా బీజేపీ చేరుతాం అని పెద్ద ఎత్తున యువత ముందుకు వస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి, బీజేపీ నర్వ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ శెట్టి, మరికల్ మండల ఉపాధ్యక్షుడు పోలమోనీ రమేష్, ఓబీసీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నిఖిల్, విజయ్ రామ్, అశోక్, పాండు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ వైతాళికుడు

### - ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి సైదయ్య - ఉద్యాన కళాశాలలోకి ఘన నివాళులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని హార్టికల్చర్ కళాశాల మోజెర్లలో నిర్వహించారు. ఈరోజు హార్టికల్చర్ కళాశాల మోజర్ల బోధన, బోధనేతర సిబ్బంది కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి రోజున ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాబూజీ గురించి ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.సైదయ్య ప్రసంగిస్తూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ దార్శనికుడని, ప్రజా పోరాట యోధుడు అని, బాపూజీ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మన సమాజాభివృద్ధికి అంకితం చేశారని కొనియాడారు. బి. రాజశేఖర్, అసిస్ట్.. ప్రొఫెసర్ (ఎంటో) %డ% ఓఎస్ఎ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. సిబ్బంది, డా.ఆర్.పూర్ణిమ మిశ్రా, డా.షహనాజ్, డా.జె.శ్రీనివాస్, డా.జి.విద్య, టి.నవ్యశ్వేత, టి.బేబీరాణి, కె.భాస్కర్, బి.చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది మరియు ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద బిడ్డలు చదువుకోవడం ముఖ్యమంత్రికి ఇష్టం లేదా?

### - గురుకులాలపై ప్రభుత్వానికి వివక్ష ఎందుకు? - కనీస వసతులు కల్పించలేని స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### - బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పేద,బలహీన వర్గాల పిల్లలు చదివే గురుకుల పాఠశాలలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత వివక్ష ఉన్నదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు. మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లలకు కనీస వసతులు కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విషాహారం, విష జ్వరాలతో, పాము కాట్లతో విద్యార్థులు బలవుతుంటే కనీసం ప్రభుత్వానికి సోయి లేదన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని మండిపడ్డారు. పేరుకు మాత్రం ప్రజా పాలన. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఊకదంపుడు ప్రసంగాలతో ప్రజల్ని మభ్యపెట్టడం తప్ప చేసిందేమీలేదన్నారు. తక్షణమే గురుకుల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## మందిపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మందిపల్లి గ్రామంలో బిజెపి నూతన సభ్యత్వ నమోదుకు కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు గొల్ల నారాయణ, మండల సభ్యత్వ కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేకర్ గౌడ్ ముఖ్యఅతిథిలుగా హాజరై భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ గ్రామంలోని బిజెపి కార్యకర్తలందరూ నరేంద్ర మోడీని ఆదర్శం చేసుకొని ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వం జరగడం శుభసూచకమని హర్షం వ్యక్తం చేస్తూ. ఈ దేశంలో ఏ పార్టీకి లేని సభ్యత్వం బిజెపికి కలదు అని ఈ దేశంలో రాజీవ్ గాంధీ తర్వాత మూడు సార్లు గవర్నమెంట్ ను ఏర్పా టు చేసినా ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుందని ఈ సభ్యత్వ కార్యక్రమాల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి చాలా మంచి జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.విద్యాసాగర్,రాష్ట్ర ఓబిసి కార్యదర్శి శంకరుల రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కనకరాజు, సీనియర్ నాయకులు జయనంద్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మదిపల్లి గ్రామ అధ్యక్షులు వెంకటరెడ్డి, గంప వెంకటప్ప, సీనియర్బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ శాంతి దినోత్సవ ర్యాలీ




**మక్తల్ మేజర్ న్యూస్ :** శనివారం అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని, విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో,పట్టణంలోని లిటిల్ ఏంజెల్ ప్రైవేట్ స్కూల్ పాఠశాల 100 మంది విద్యార్థులు జాతీయ జెండాలను చేత బూని, ప్రపంచ శాంతి-వర్ధిల్లాలి, ద్వేషంతో ఎవరిని గెలవలేము- శాంతితో ప్రపంచాన్ని గెలవచ్చు, ప్రతి ఒక్కరిలో ఉండవలసిన- మతమే శాంతి, అను నినాదాలు ఇస్తూ,పట్టణ పురవీధుల గుండా ప్రపంచ శాంతి ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేయుటకు, అవగాహన కల్పించుటకు ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీని విశ్రాంతపి ఈ టి బి.గోపాలం జండా ఊపి ప్రారంభించారు. అనంతరము విశ్రాంత పిఈటి బి .గోపాలాం మాట్లాడుతూ 1981 సెప్టెంబర్ 21న ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానం చేసి ,ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 21న ప్రపంచ శాంతి దినోత్సవాన్ని దేశాలన్నీ జరుపుకోవాలని, ప్రపంచంలో అన్ని దేశాలు శాంతికి కట్టుబడి, మతసామరస్యాలను కాపాడుటకు కృషి చేయాలని, ఒక దేశం ఇంకొక దేశంపై దురాక్రమణ చేయరాదని, ప్రపంచంలో అన్ని దేశాలు ఒకటేనని ,ఎన్ని మతాలు ఉన్నా సంస్కృతి ఉన్న సాంప్రదాయము,భాషలు వేరైనా మనమంతా ఒకటేనని చాటి చెప్పి, శాంతి కొరకు అందరూ కృషి చేయాలని, ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలకు తెలిపినది అన్నారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు బి.దామోదర్,సి.అమ్రేష్ పాఠశాల కరస్పాండెంట్ కే. జగదీష కుమార్ ,ప్రిన్సిపల్ మహబూ మై బోలి,శిని జగదీష్ ,నజ్మ ఉన్నిసా, ఇందిరా,రాజేశ్వరి, సల్మా, ఈశ్వరి, సమీనా, బుష్రా సతీష్ 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ




**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి లక్ష్మమ్మ సూచించారు. శనివారం ఆత్మకూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడారు. పోషణ మాసం అనేది దేశవ్యాప్తంగా పోషకాహారంపై అవగాహన కల్పించడం, పిల్లలు, గర్భిణులు, బాలిం తలు, యువతుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్ర మమని అన్నారు. పోషణ మాసం కార్యక్రమాలు సెప్టెంబరు 1 నుంచి 30 వరకు జరగనున్నాయని తెలిపారు. ఈ ఏడాది పోషణ మాసం ప్రత్యేకంగా గ్రోత్ వృద్ధి మానిటరింగ్, రక్తహీనత నివారణ, అనుబంధ ఆహారం, సాంకేతికత ఉపయోగం వంటి అంశాలపై దృష్టిసారించనుందని, సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి, లెక్చరర్లు షకీల్ అహ్మద్, చక్రపాణి రెడ్డి, గిరి, అంజలన్న, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి,నర్మద, శ్రీలత తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ప్రతి రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలోనీ శనివారం నాడు. అండర్ 14 అండర్ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ గేమ్స్ కి ముఖ్యఅతిథిగా కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత పాల్గొని ,పోటీలను ప్రారంభించారు. మండల స్థాయి గేమ్స్ లో కబడ్డీ, కోకో, వాలీబాల్ నిర్వహించారు. మంజులత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత, జయంతి, అప్పంపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు భానుప్రియ, పేరూరు పాఠశాల ఉపాధ్యాయురాలు నాగమణి, మరియు పోలైట్ మాడల్ స్కూల్ సిబ్బంది, గుడ్ షెఫర్డ్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి కాంట్రాక్ట్ పోస్టుల జాబితా విడుదల

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు ఎక్స్ అఫీషియో సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ హైదరాబాద్ ఉత్తర్వుల ప్రకారం నారాయణపేట జిల్లాలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో వివిధ కారణాలవల్ల ఏర్పడిన (27) ఖాళీలు ( స్పెషల్ ఆఫీసర్ (1), పిజిసిఆర్టి (11), సిఆర్టి (11) మరియు %ూజు% (4) కాంట్రాక్టు పద్ధతిలో భర్తీకై 2023 జులై లో ఆన్లైన్ పద్ధతిలో రాత పరీక్ష నిర్వహించబడినది. ఇట్టి భర్తీకి సంబంధించి క్యాటగిరి ల వారీగా మెరిట్ కం రోస్టర్ టెంటేటివ్ ప్రొవిజినల్ లిస్టు 1:3 ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఎక్స్ అఫీషియో సమగ్ర శిక్ష నారాయణపేట కార్యాలయం నోటీస్ బోర్డ్ యందుయందు మరియు deonarayanpet.weebly.com నందు శనివారం ప్రకటించబడినది. ఇట్టి జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 23 మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఎక్స్ అఫీషియో సమగ్ర శిక్ష నారాయణపేట కార్యాలయము నందు సమర్పించవలెనని ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలు ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించబడవని కావున అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



**నర్వ మేజర్ న్యూస్:** నర్వమండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, నర్వ మండల ప్రధాన కార్యదర్శి కె.అయ్యన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను నర్వ మండల తహసీల్దార్ మల్లారెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కలిగేలా ముందుకు తీసుకెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ , నర్వ మండల కమిటీ సభ్యులు నరేష్ , దశరథ్ , పరశురాం రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీఆర్టీయ్యు నూతన కార్యవర్గం ఏకగ్రీవం ఎన్నిక



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలం లో శనివారం పీఆర్టీయూ తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నర్వ మండలానికి విచ్చేసినటువంటి పిఆర్టియు తెలంగాణ నారాయణపేట జిల్లా అధ్యక్షులు మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శినల్గొండ మహేష్, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు కాశన్న ఆధ్వర్యంలో, నర్వ మండలం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నర్వ మండల అధ్యక్షులుగా ఏ. రాజు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ నర్వ గారిని, ప్రధాన కార్యదర్శిగా శివశంకర్ ఎస్. ఎ తెలుగు పాతర్చేడ్ ని, కార్యవర్గ సభ్యులుగా బి. ప్రకాష్ ఎస్ ఏ జీవశాస్త్రంని ఏకగ్రీవంగా ఏన్నుకోవటం జరిగింది.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**మాగనూరు మేజర్ న్యూస్:** విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలన్ని వాసవి కిరాణం, బహుమతులు దాత రాము అన్నారు. మండల కేంద్రంలోని మండల స్థాయి ఆట పోటీలు ప్రభుత్వ ఆదేశాలు మేరకు పిడి రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఆట పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాము వాసవి కిరణం దాతగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆట పోటీలలో పాల్గొన్న విద్యార్థులు శారీరక మానసిక ఒత్తిడి నుండి బయటపడి ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా విద్యార్థులు ఆట పోటీలు ఆడాలన్నారు. అదేవిధంగా ఓటమి ఎప్పుడు విజయానికి నాంది పలకాలని ఓటమి అయినటువంటి విద్యార్థులు తప్పకుండా మళ్లీ భవిష్యత్తులో మంచిగా ఆటలు ఆడి విజయం సాధించాలని ప్రోత్సాహించారు. జిల్లాస్థాయిలో ఆటలు ఆడి మాగనూరు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు రేపు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ మురళీధర్ ఎంపీడీవో ,పీఈటీలు వాణి మీనా, రేణుక ,మధుసూదన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సొంత పనులకు వాడుతున్న గ్రామపంచాయతీ ట్రాక్టర్...?

**- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి - చిన్న రేవల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేందర్ డిమాండ్**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** తన సొంత పనుల కోసం తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి చంద్రమౌళి గ్రామపంచాయతీ ట్రాక్టర్ను ఉపయోగించుకుంటున్నారని చిన్న రేవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేష్ పేర్కొంటున్నారు. శనివారం ఈ మేరకు బాలనగర్ మండల ఇన్చార్జ్ ఎంపీడీవో విజయ కుమార్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాజా మాజీ సర్పంచ్ ఇంటిని కూలగొట్టిన మట్టిని రాత్రి సమయంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో తరలిస్తుండడం జరుగుతుందని ఇదే విషయాన్ని గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే చెత్తను ఎత్తే ట్రాక్టర్ మీ ఇంటి దగ్గర చెత్త ఉంటే చెప్పండి అది కూడా ఎత్తుతుందని సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అవసరాల కోసం ఉపయోగించాల్సిన ట్రాక్టర్ను ప్రైవేటు వ్యక్తుల అవసరాల కోసం ఉపయోగిస్తూ ఉండడం జరుగుతుందని, అందుకు పంచాయతీ కార్యదర్శి సహకరిస్తున్నారని సహకరించిన పంచాయతీ కార్యదర్శి పై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేసిన పత్రంలో పేర్కొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి - జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిల్లలు పాఠశాల లో చేరేలా ప్రత్యేక కార్యాచరణ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి/ గట్టు మండల ప్రత్యేక అధికారి ప్రియాంక తెలిపారు. శనివారము గట్టు, కెటి దొడ్డి మండలాలలో ఎక్కువ మంది విద్యార్థులు కాటన్ సీడ్ పనులకు వెళ్తున్నారని, అటెండన్స్ శాతం పడిపోతున్నందున ప్రత్యేకంగా "డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ అండ్ చైల్డ్ లేబర్" టీమ్ లు ఏర్పాటు చేసి, డ్రాప్ ఔట్ పిల్లలను బడికి పంపాలని జడ్పిహెచ్ఎస్ ఆలూర్ పత్తి పొలాల్లో మండల అధికారులతో కలిసి పర్యటించారు. తల్లి దండ్రులకు పిల్లలను బడికి పంపాలని అవగాహన కల్పించారు. అనంతరం అలూర్ జడ్పిహెచ్ఎస్ లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. తదనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి , ఎంపిడిఓ చెన్నయ్య, ఎంఈఓ నరసింహ, జిహెచ్ఎమ్ నాగరాజు, నీతి అయోగ్ కో ఆర్డినేటర్ అఫ్జల్, డిడబ్ల్యూఓ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కెటి దొడ్డి మండలంలో కొండాపూర్ లో 21 మంది డ్రాప్ ఔట్ స్టూడెంట్ ను గుర్తించి మోటివేషన్ చేసి, క్లాస్ లకు వచ్చే విధంగా చేసినట్లు ఎంఈఓ సురేష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినటర్ హంపయ్య, ఎంఎన్ఓ వెంకటేశ్వరరావు, ఎంపిహెచ్ఎస్ హెచ్ఎం మురళీధర్, ఉపాధ్యాయులు, ఎంవిఎఫ్ వారు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**నారాయణపేటటౌన్ మేజర్న్యూస్:** రైతులు రైతు వినియోగదారుల ఫోరం ఆశ్రయించి న్యాయం పొందవచ్చు అని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్ నాగేశ్వరి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం ఊట్కూరు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయాధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత శాస్త్రవేత్తలు విచారణ చేసి సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేస్తారని తెలిపారు. తరువాత రైతు వినియోగదారుల ఫోరం ఆశ్రయించి నష్టపరి హారం పొందవచ్చు అని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం పొందాలనుకునేవారు 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కుకాల్ చేయవచ్చని అన్నారు. వ్యవసాయఅధికారి గణేష్ రెడ్డి ఏఈఓ స్వరూప రాణి పిఎల్వి హాజమ్మ పాల్గొన్నారు.

## ఐఎంఏ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ పి జే బాబు, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ ఇంద్రనీల్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ప్రముఖ వైద్యులు చిన్నపిల్లల డాక్టర్ పిజే బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తరుణి బ్యాంకెట్ హాల్ శనివారం రోజు ఐఎంఏ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా డాక్టర్ ఇంద్రనీల్ జిల్లాఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్కుమార్ కోశాధికారిగా డాక్టర్ మోహన. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా డాక్టర్ హరికృష్ణ.డాక్టర్ చైతన్యలను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శుల కమిటీ సభ్యులను పలువురు ఐఎంఏ సీనియర్ నాయకులు వైద్యులు అభినందనలు తెలిపారు ఐఎంఏ బలోపేతం కోసం కృషి చేస్తానని నూతన అధ్యక్షులు డాక్టర్ పి జె బాబు తెలిపారు నూతన కమిటీని ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వైద్యుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆధునిక సాంకేతికను వనపర్తి జిల్లా వైద్యులకు పరిచయం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## ప్రయోగాత్మక విద్యతోనే ఉన్నత స్థాయికి.. - సోహం అకాడమీ ఫౌండర్ సహదేవ్..




**వెల్దండ. మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో ప్రతి విద్యార్థి ప్రయోగాత్మక విద్యతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరగలుగుతారని సోహం అకాడమీ ఫౌండర్ సహదేవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో .మాడల్ పాఠశాలలో ఎన్ సి సి.సిఎస్ఆర్ కంపెనీల మద్దతుతో సోహం అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోబోటిక్స్ ఇన్ అకాడమిక్ పై శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో సృజనాత్మక సాంకేతిక నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలని లక్ష్యంతో రోబోటిక్స్ పై శిక్షణ అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏదైనా సమస్య వస్తే రోబడికి ద్వారా ఏవిధంగా సమస్యను ఏవిధగా పరిష్కరించాలనే సామాజిక స్పృహ విద్యార్థులు రావడం లక్ష్యంగా ప్రతి విద్యార్థి రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను తెలపడం జరుగుతుందన్నారు.. రోబోటిక్స్ పై అవగాహన కలిగి ఉండడం వల్ల రాష్ట్రంలో జరిగే రోబోటిక్స్ ప్రదర్శన పోటీలలో. ఇన్నోవేషన్ పోటీలలో వెల్దండ విద్యార్థులు సైతం పాల్గొన విధంగా వారికి రోబోటిక్స్ అందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులందరికీ శిక్షణ సర్టిఫికెట్స్ తోపాటు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత. మోడల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్. ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.

## గద్వాల అనంత హాస్పిటల్ లో వైద్యుల... యాజమానుల తీరు మారదా?

**- చర్యలు తీసుకోవాలని కలెక్టర్, డిఎంహెచ్ఓకి ఫిర్యాదు**





**ఐజ మేజర్ న్యూస్:** పేద ప్రజలకు అందాల్సిన వైద్యం సక్రమంగా అందక పేదలకు వైద్యం మరియు ఉన్నత స్థాయిలో ఉన్న మరొకరికి మరొక వైద్యం చేసేలా హాస్పటల్లో నెలకొన్నాయి. ప్రభుత్వం అందరికీ సమన్యాయంగా వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేస్తున్న జోగులాంబ గద్వాల జిల్లాలో అందుకు విరుద్ధంగా వైద్యం చేసే హాస్పటల్లో మరి దారుణంగా పేదల కడుపున కొడుతూ పేదలకు అందాల్సిన వైద్యం అందక పేదలపై నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకొని చట్టాలు సామాన్యుల పైనే పనిచేస్తాయి లేక డబ్బు ఉన్నోళ్లకే చుట్టాలుగా వైద్యం అందుతుందా అని శనివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ డిఎంహెచ్వోకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో. ఐజ రాజు మాదిగ ఎంఎస్ పి జిల్లా కన్వీనర్. ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అద్యక్షులు జోగులాంబ గద్వాల జిల్లా ఎం సి. నందు కాంగ్రెస్ జిల్లా అదికార ప్రతినిది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి మెరుగైన వైద్యం అందించండి

### - ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గం పరిధిలోని బలిద్ పల్లి గ్రామానికి చెందిన చిన్నారి వై ప్రజ్ఞ ఇటీవల అనారోగ్యానికి గురైంది .ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చిన్నారి ప్రజ్ఞ కు మెరుగైన వైద్యం అందించాలని రెండు లక్షల రూపాయల ఎల్ ఓ సిని శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో చిన్నారి తండ్రి వై ఆంజనేయులుకు అందజేశారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మహత్యల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి వ్యక్తి దృఢ సంకల్పబలంతో ముందుకు సాగాలని ఎప్పుడు పాజిటివ్ ఆలోచనలు చేయాలని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యాసంస్థలు డిగ్రీ ఇంటర్ విద్యార్థులకు ఆత్మహత్యల నివారణ పై అవగాహన సమావేశం విద్య సంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలని నిరుత్సాహపడకుండా అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఎదగాలని సూచించారు చిన్న చిన్న విషయాలకు ఒత్తిడికి గురికాకుండా సానుకూల దృక్పథంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యాసంస్థ కరస్పాండెంట్ బి రాజ మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు మురళీధర్ రెడ్డి రాజేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ఎం ప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండ కాంగ్రెస్ పార్టీ



**వనపర్తి టౌన్ నేడు న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం శనివారం వనపర్తి పట్టణం 1,11,13, 23 వ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కౌన్సిలర్లు భువనేశ్వరి శ్యామ్ , సుమిత్ర యాది నక్క రాములు కాంగ్రెస్ నాయకుడు చుక్క రాజు ప్రజా పాలనలో ప్రజల వద్దకే వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేసారని మున్సిపల్ చైర్మన్ పుట్ట పాకాల మహేష్ తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. వనపర్తి పట్టణంలో పలు వార్డులలో 20 మందికి సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి కేసు నమోదు : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండలపరిది లోని రామిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన బోడ రాములు(47) శనివారం తన వ్యవసాయ పొలంలో కొట్టంలో పశువులను కట్టేస్తుండగా సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు వారు తెలిపారు వెంటనే నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు వారు తెలిపారు మృతుని భార్య సంజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు వారు తెలిపారు బోడ రాములు మృతితో గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి.

## ఎస్‌జిఎఫ్‌ఖోఖో, కబడ్డీలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న కూచూరు విద్యార్థులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ,ఖో ఖో పోటీలలో కూచూర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి అండర్ 17, అండర్ 14 లలో ఉత్సాహంగా పాల్గొని ఖోఖో కబడ్డీలలో ప్రథమ బహుమతి సాధించారు. విద్యార్థులకు మొదటి బహుమతి షీల్డ్ కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు హజార్ అలీ స్వయంగా బహుమతులు అందిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులకు పి ఈ టి వినోద్ కుమార్,కూచూర్ గ్రామస్తులునాయకులుప్రధానోపాధ్యాయులువేణుగోపాల్,అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు చదువులో రాణించేలా తల్లిదండ్రులు దోహదపడాలి : గెజిటెడ్ హెడ్మాస్టారు బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** పిల్లలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు గురువులతో పాటు, తల్లిదండ్రులు దోహదపడాలని లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతినెల జరిగే పిటిఎం సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవుతూ విద్యార్థుల అభ్యాసనం ప్రగతిని నిరంతరం తెలుసుకుంటూ ఉపాధ్యాయు లకు సహకారం అందించిన ట్లయితే మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసిన వారవుతారని అన్నారు. ఈ కార్య క్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, వార్డెన్లు, ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి : పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ .శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్ :** పిల్లలు చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరిగా ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ సూచించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ముడుమాల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పేరెంట్స్ , టీచర్స్ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారా? లేదా? పిల్లలుబాగా చదువుతున్నారా ? అనే విషయాలు తెలుసుకోవాలంటే ప్రతీ తల్లిదండ్రి ప్రతి నెలలో ఉపాధ్యాయులు నిర్వహించే పేరెంట్స్ సమావేశాలకు తప్పనిసరి హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు రమణ, లక్ష్మీ నారాయణ, మహేశ్వరి, నిజగుణ శివయోగి, అంజప్ప, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, చాంద్ బీ, సురేఖ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటేష్, హన్మంతు, మారేప్ప, లక్ష్మన్, రమేష్, అంజప్ప, బాలరాజు,శ్రీదేవి, ఎల్లమ్మ,వెంకటప్ప బాలప్ప, మైనోద్దిన్, వెంకటేష్, హైమ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేవిపిఎస్ ఆధ్వర్యంలో చలో సంక్షేమ భవన్ ధర్నాను జయప్రదం చేయండి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీన హైదరాబాదులోని సంక్షేమ భవన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాగర్ కర్నూల్ %ఖుూూ%.జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో పెంచిన మెస్ చార్జీల ధరలతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు మార్కెట్లో ఉన్న నిత్యావసరాల ధరలు అధికంగా ఉండడం వలన విద్యార్థులకు మెనూ ప్రకారం అందడం లేదని కేవలం ప్రభుత్వం మెనూ చార్ట్ చూపి విద్యార్థుల యొక్క కడుపులను మడుస్తుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 3 లక్షల 30 వేల మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో చదువుతున్నారని హాస్టళ్లకు మౌలిక వసతులు శాశ్వత భవనాలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమల సత్యనారాయణ, బక్క కృష్ణ .శివరాం, నరేందర్, రాములు, కృష్ణా ,చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి - ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి



**లింగాల, మేజర్ న్యూస్:** సామాజిక భద్రత కోసం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి డిమాండ్. శనివారం లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులలో అభద్రతాభావం నెలకొన్నదని అన్నారు. దాదాపూ రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాలతో ముడిపడి ఉన్న పాతపెన్షన్ ను సాధించడమే లక్ష్యమని అన్నారు. పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పెన్షన్ ఆక్రోష్ మార్చ్ జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాతపెన్షన్ ను ఖచ్చితంగా అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఘంగాపురం స్థిత ప్రజ్ఞ పిలుపు మేరకు నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు అమరేందర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే పెన్షన్ ఆక్రోష్ మార్చ్ ర్యాలీ ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ బషీర్ అహ్మద్, కొండయ్య, పురుషోత్తం, రామచంద్రం, విజయ కుమార్, శేఖర్, రమేష్, శశి కళ, మహేశ్వరి, యాదమ్మ, ధరం సింగ్, శమీన్ బేగం, నర్సింహులు, చంద్ర కళ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో విశ్వనాథం వెంకటరమణకు ఘన సన్మానం..

### - శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్గౌడ్ మాజీ జెడ్పిటిసి పి విశ్వేశ్వర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నేత వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ ఇటీవల తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రెజరర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కొత్తకోట పట్టణంలో విశ్వనాథం వెంకటరమణ ను కలిసిన జిల్లా మాజీ జడ్పి వైస్ చైర్మన్ జి వామన్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషిని భర్త మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ వెంకటరమణకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ హెూటల్ రాములు యాదవ్ రైస్ మిల్లర్లు బచ్చు వెంకటరమణ విశ్వనాథం గంగాధర్ తదితరులు ఉన్నారు

## పిఆర్‌టియుటీయస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పిఆర్ టియుటీఎస్ నూతన కార్యవర్గ ఎన్నికను జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్ధన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి, ఎలక్షన్ అబ్జర్వర్ గా విచ్చేసినటువంటి యం.రఘువీర్, మండల ఉపాధ్యాయులు ప్రాథమిక సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది.మండల అధ్యక్షులుగా జి. ఎల్లప్ప,ప్రధాన కార్యదర్శిగా జి.బాబుమండల గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ రెహమాన్ మండల అసోసియేట్ అధ్యక్షులుగా ఆర్ కే. అశోక్, జి.లక్ష్మణ్ లుగా మండల అధికార ప్రతినిధులుగా డి.వెంకటేష్,ఎస్ జి టి అనుగొండ, గురురాజు,ఎస్ జి టి యర్సన్ పల్లి,మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా నజియా బేగం, ప్రసన్న కుమారి,ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ పి ఎస్ హెచ్ ఎం సి పి యస్, రాజగోపాల్ స్కూల్ అసిస్టెంట్ బాయ్స్ ఉన్నత పాఠశాల,హనుమంత గౌడ్,పసుపుల పాఠశాల వెంకట్ రెడ్డి, ఎస్ జి టి జక్లేర్ రాములు,ఎస్ జి టి మద్వార్ మహిళా ఉపాధ్యక్షురాలుగా చంద్రకళ, ఎస్ జి టి సంగంబండ,కార్యదర్శులుగా వివేకానంద గౌడ్, ఎస్ జి టి నర్సిరెడ్డిపల్లి, ఆంజనేయులు,ఎస్ జి టి రుద్ర సముద్రఓ, నరేష్,ఎస్ జి టి మంతన్ గౌడ్, బాల్ రాజ్,ఎస్జిటి వనయకుంట,యం ఆర్.రాజేష్ కుమార్,ఎస్ జి టి కాట్రేవ్ పల్లి, శ్రీకాంత్ రెడ్డి,ఎస్ జి టి మంతన్ గౌడ్,మహిళా కార్యదర్శి తిరుమల స్కూల్ అసిస్టెంట్ కర్ని కాంప్లెక్స్ ప్రతినిధులుగా హనుమప్పచారి, ఎస్ జి టి జక్లేర్,రాము ఎస్జిటి గోప్లాపూర్. వీరందరిని పి ఆర్ టి యు టి ఎస్ నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. అంతకుముందు రెండు దశాబ్దాలకు పైగా సంఘానికి ఎనలేని సేవలు చేసి, సర్వీసులు అందించిన మాలి పటేల్ శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది.

## శంకుస్థాపన దిమ్మెను ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి : బిఆర్ఎస్ నాయకులు



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** గత బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఐ.టి శాఖ మాజీ మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవం చేసిన ఐటీ టవర్ శంకుస్థాపన దిమ్మెను ఎవరో గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారని శనివారం బిఆర్ఎస్ నాయకులు శంకుస్థాపన దిమ్మెను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రూరల్ ఎస్. ఐ జలంధర్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గట్టు యాదవ్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మాజీ సర్పంచ్ సుధాకర్,సింగిల్ విండో డైరెక్టర్ చెన్నారెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, స్టార్.రహీమ్, సూర్యవంశపు. గిరి, జోహెబ్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్ ,చిట్యాల.రాము, %బూ.ఖ%.పాషా, ఆరీఫ్, వెంకటేష్ గౌడ్, పి.మహేష్, సత్యం, బాలకృష్ణ, మన్నెం, శ్రీను, సురేష్, భాస్కర్, శేఖర్, మోహన్ నాయి, సోషల్ మీడియా అధ్యక్షుడు నందిమల్ల. అశోక్ ఉన్నారు.

## రక్తదాన శిబిరం నిర్వహించిన బీజేపీ జిల్లా యువమోర్చా : బిజెపి జిల్లా యువ మోర్చా



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న సేవా మహాయజ్ఞంలో భాగంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.నారాయణ,ఆర్. లోక్నాథ్ రెడ్డిలు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినమైన సెప్టెంబర్ 17 నుండి వారం రోజులపాటు (సేవాసప్తాహ్) సేవా మహాయజ్ఞంలో భాగంగా యువమోర్చా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ అభిమానులు, యువతను పెద్ద ఎత్తున సమీకరించి మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, ఆ యూనిట్లను రెడ్ క్రాస్ ఇతర బ్లడ్ బ్యాంకులకు అందజేయాలనే రాష్ట్ర అధ్యక్షుల పిలుపుమేరకు వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకాపు మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, జిల్లా కోశాధికారి భాసెట్టి శ్రీనివాసులు, యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, జిల్లా అధికార ప్రతినిధి %ఆ% మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ , యువ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం నియామక పత్రాలు అందజేత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్నూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ నియామక పత్రాలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఆరు గ్యారెంటీలో గృహలక్ష్మి పథకం కింద 500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దీరుమల్లు యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాల్పేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాపూజీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



**శీరంగాపూర్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నివాళ్లు అర్పించి తొలి తరం తెలంగాణ ఉద్యమ నాయకులు తెలంగాణ జాతికి ఆది గురువుగా తెలంగాణ కోసం జీతాన్నే కాదు జీవితాన్ని ఇచ్చిన త్యాగశీలి గా అభివర్ణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు శ్రీ రంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి , మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న , నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మండగిరి చిన్న గోవిందు మరియు యువజన నాయకులు గొల్లవాళ పరుశరామ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా గ్రీజర్ వాటర్ పంపిణీ



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూరి బాయి %ఆ% ధరూర్ బీసీ హాస్టల్ లో ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ధరూర్ మండల బికేయంఆర్ సైన్యం, నాయకులు ఆధ్వర్యంలో గ్రీజర్,ఇన్వర్టర్స్,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేయడం జరిగినది. అదేవిధంగా ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నుంచి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి కేకును తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్.రామకృష్ణ నియామకం

### - ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి నాయక్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నూతనంగా బిజెపి ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్ రామకృష్ణను ఎన్నుకున్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్ రామకృష్ణకు ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ నియామక పత్రమును అందజేశారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మాధవ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి,బి. కుమారస్వామి, బీజేవైఎం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, శంకర్ నాయక్, పాల్గొన్నారు.

## చిన్నారుల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ పరిశీలన : జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె.రవికుమార్ నాయక్



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండలం లోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల కారుకొండ, లింగసాని పల్లి, తాడూరు మండల పరిధిలోని పర్వతాయపల్లి ఆరోగ్య ఉప కేంద్రాల లో శనివారం చిన్నారులకు జిల్లావైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ పరిశీలించారు. ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో పంపిణీ చేస్తున్న టీకాల నాణ్యతను పరిశీలించారు. చిన్నారులకు ప్రాణాంతక వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న వాటి వివరాలు వచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు తప్పనిసరిగా తెలియపరచి వాటి యొక్క ఫలితాన్ని వారికి తెలియజేయాల న్నారు. తదుపరి వేసేటికా తేదీని సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడ్ లేవాల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ నారాయణ,ఆరోగ్య విస్తీర్ణ అధికారి బాదం రాజేశ్వర్, వ్యాక్సిన్ ఇంచార్జ్ డి.కుమార్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు విజయ,పద్మ యాదమ్మ, హైమావతి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

### - కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ నవాబ్



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ నవాబ్ అధికారులను పాలక మండలి కోరారు. శనివారం రోజు మున్సిపల్ కమిషనర్ సరస్వతి మరియు చైర్మన్ మనోరమలను కలిసి ప్రధానంగా మున్సిపాలిటీలో అన్ని వార్డులలో వీధి దీపాలు వెలగడం లేదని అలాగే మిషన్ భగీరథ నీరు కొన్ని వార్డులలో రావడంలేదని వారి దృష్టికి తీసుకువెళ్లారు . సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సరస్వతి, చైర్మన్ లు ,వెంటనే సమస్య పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో రఘుపతి నాయుడు ,మన్సూర్ ,జాకీర్ ,బాబు, ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

## 2000 ఆర్థిక సాయం అందించిన మాజీ ఉప సర్పంచ్

**కోయిలకొండ మేజర్న్యూస్:** మండలంలో ఉన్న అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ లోని అర్జున్ తిరుమలంపల్లి వెంకటమ్మ అంత్యక్రియల కోసం 2000 రూపాయలు ఆర్థిక సాయం మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్జున్ వెంకటమ్మ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజేందర్ రెడ్డి ,చంద్రనాయక్ ,రాఘవరెడ్డి ,భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ శెట్టి, అర్జున్ రాజన్న ,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం పట్ల హర్షం

**పాలమూరు మేజర్న్యూస్:** తెలుగు విశ్వవిద్యాలయానికి ప్రసిద్ధ పరిశోధకులు, గోల్కొండ పత్రిక సంపాదకులు, తొలి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సురవరం ప్రతాపరెడ్డి పేరును రాష్ట్ర ప్రభుత్వం పెట్టడం పట్ల శనివారం పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి తొలి శాసనసభ్యుడిగా, కవిగా, రచయితగా, తెలంగాణ భాషా సంరక్షకుడిగా తెలుగు సాహిత్యానికి సురవరం ప్రతాపరెడ్డి ఎనలేని సేవలు చేశాడన్నారు. ఆయన పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడం సముచిత నిర్ణయమన్నారు.

## స్కూల్ వాలంటీర్‌కు ఒక నెల జీతాన్ని అందజేత



**ఐజ మేజర్ న్యూస్:** రాజోలి మండలం ముండ్లదిన్నె గ్రామం లోని యు.పి.ఎస్ పాఠశాలలో ఎన్.సి.ఈ.ఆర్.టి. ఆదేశానుసారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం శనివారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో ఒక నెల 5000 రూపాయయల వాలంటీర్ జీతాన్ని అందచేసిన గ్రామస్తుడు ఉప్పరి మహేష్ .ముఖ్యంగా కొన్ని రోజుల క్రితం ఉపాధ్యాయుల కొరత వుందని ఉపాధ్యాయులు గ్రామస్తుల దృష్టికి తీసుకురాగా గ్రామస్తులు ముందుకొచ్చి తమలో తాము అనుకుని మేము నెల జీతం ఇస్తాం..మేము నెల జీతం ఇస్తాం అంటూ ఒక పది మంది ముందుకొచ్చారు . అలాంటి దాతల సహరముతో ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం నిర్వహించిన సమావేశములో ఉపాధ్యాయులు,గ్రామస్తుల మధ్యలో వాలంటీర్ సరళ చేతికి అందించడం జరిగింది. ఈయన చేసిన సహాయానికి గ్రామస్తులందరు హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా సమావేశములో చర్చించిన అంశాలు.. జ్వరంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చేతులను శుభ్రంగా ఉంచుకోవడం. జ్వరం వచ్చిన వెంటనే డాక్టర్ను సంప్రదించడం. దోమల నివారణ చర్యల గురించి చర్చించడం జరిగింది. విద్యార్థులు సాధించాల్సిన అంశాలు తెలియజేసి ఆ దిశగా సలహాలు పంచుకోవడం జరిగింది. పాఠశాల హెచ్ఎం బుజ్జి మేడం, ఉపాధ్యాయులు శారదా మేడం, చైతన్య మేడం ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మార్తమ్మ, మాజీ విద్యాకమిటీ చైర్మన్ నాగేష్, ఉప్పరి మహేష్,సత్యారెడ్డి, మహానంది,మహేష్, వాలంటీర్ సరళ,ఎం. వి ఫౌండేషన్ అనిమిరెడ్డి, బడే సాబ్, ఎంవిఎఫ్ వాలంటీర్ సుజాత మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## నేడు సాహితీ పురస్కారాల ప్రదానం

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ గైడ్స్ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు సాహితీ పురస్కారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షురాలు రావూరి వనజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాళోజీ పురస్కారాన్ని డాక్టర్ రాయారావు, సూర్యప్రకాశ్ రావుల కు, పాకాలా యశోధారెడ్డి పురస్కారాన్ని కె.వీణారెడ్డి లకు అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఓయూ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య మసన చెన్నప్ప, ప్రముఖ ఆంగ్ల రచయిత డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి, డీఈఓ రవీందర్లతో పాటు ప్రముఖులు హాజరు కానున్నారని ఆమె పేర్కొన్నారు. సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రకటనలో కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన పీజీ 2 సెమ్ పరీక్షలు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో 8 పరిక్షా కేంద్రాలలో శనివారంతో పీజీ 2 వ సెమ్ పరీక్షలు ప్రశాంతం గా ముగిసాయి. ఎంఏ తెలుగు, ఆంగ్లం, రాజనీతి శాస్త్రం, సోషల్ వర్క్, ఎంబిఏ, ఎంసిఏ, ఎంఎస్సీ రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, సూక్ష్మ జీవ శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం మొదలగు సబ్జెక్టు లలో పరీక్షలు జరిగాయని పరీక్షల నియంత్రణ అధికారి డారాజ్ కుమార్ తెలిపారు. పరీక్షల నిర్వహణ లో సహకరించిన చీఫ్ సూపరిండెంట్స్, ఇన్విజిలేటర్స్ ను అభినందించారు. చీఫ్ సూపరింటెండెంట్ డా చంద్రకిరణ్, పరిశీలకులు డా అంకం భాస్కర్‌లు కంట్రోల్లర్‌తో ఉన్నారు. పిజి, ఎంసీఏ, ఎంబీఏ విభాగంలో 1873 విద్యార్థులకు గాను, 1769 పరీక్షకు హాజరయ్యారు. 101 విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. ముగ్గురువిద్యార్థులుమాల్ ప్రాక్టీస్కు పాల్పడ్డారని తెలిపారు.

## ఖానాపూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**మక్తల్ మేజర్ న్యూస్ :** బీజేపీ జాతీయ రాష్ట్ర పిలుపుమేరకు మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ మండల ప్రెసిడెంట్ చిట్యాల లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన బీజేపీ సభ్యత్వం కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్చార్జి కల్లూరు నాగప్ప మాజీ సర్పంచ్ చాపాలి నర్సింహులు మాజీ ఎంపీటీసీ సభ్యులు చిన్న రాములు భూత్ కమిటీ అధ్యక్షులు జగదీష్ వెంకటయ్య నందు వెంకటేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## వర్కూర్ మాజీ సర్పంచ్ మృతి



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వర్కూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శివరాజ్ రెడ్డి వయస్సు 60 సం,, అనారోగ్యంతో గత నెల రోజులుగా కాలేయ సమస్య వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందారు.

